# చందనపు బొమ్మ

అరుణ పప్పు

కథలు



# చందనపు బొమ్మ

అరుణ పప్పు కథలు

ప్రచురణ :

అబ్బిగారి రాజేంద్రప్రసాద్, అధ్యక్షులు

**రాష్ట్ర కథానిలయం**

గురజాడ నగర్, **నందలూరు**

కడప జిల్లా - 516 150

CHANDANAPU BOMMA
Aruna Pappu

*published by :*

Rashtra Katha Nilayam

Gurajada Nagar, Nandalur, Kadapa Dt.

Cell : 9441056159

*Printing :* 2013 January

*Cover Design :* A. Giridhar

*for copies :*

Visalandhra Publishing House
Visalandhra Book House all Branches
Rashtra Katha Nilayam , Nandalur,

*e book : www.kinige.com*

*printed at :*

SRI SRI PRINTERS
Vijayawada - 520 002
Cell : 94906 34849

₹ : 120/-
$ : 10

# ప్రచురణ కర్తల మాట

కథ జీవితానికి ప్రతిబింబం.

జీవితం కథకు మూలబీజం.

సమాజంలో నిత్యం మనకు కనిపించే వ్యక్తులే కథల్లో కళాత్మకంగా కనిపిస్తారు. వాళ్లలో కొందరు నవ్విస్తారు, కొందరు ఏడిపిస్తారు, కొందరు ఆలోచింపజేస్తారు, నీతులు బోధిస్తారు... మరోపక్క అసూయాపరులు, నయవంచకులు, అపవాదులు వేసేవాళ్లు, మాటలతోనే పబ్బం గడుపుకొనేవాళ్లు కనిపిస్తారు. అలాగే అంతర్మథనం చెందేవాళ్లు, సందేశాలిచ్చేవాళ్ళు, భవిష్యత్తుకు బాటలు వేసేవాళ్ళు.... ఇంకా ఎందరో కథల్లో దర్శనమిస్తారు.

ఉత్తమ కథ మనుషుల్లో ఉత్తమసంస్కారాన్నీ సరైన ఆలోచనా సరళినీ పెంపొందిస్తుంది. గొప్ప మానసిక వికాసాన్నిస్తుంది. తద్వారా ఉత్తమ సమాజం ఏర్పడేలా దోహదం చేస్తుంది. దాని కోసమే మా ప్రయత్నాలన్నీ. వాటిలో భాగంగానే కడప జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడిగా ఉన్న నేను మండల కేంద్రమైన నందలూరులో 'రాష్ట్ర కథా నిలయం' పేరిట కథల గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్నాను. గడచిన ఏడు సంవత్సరాలుగా ప్రముఖ కథారచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ కేతు విశ్వనాథరెడ్డి పేరిట ఉత్తమ కథా రచయితకు పురస్కారాన్ని ప్రతిఏటా అందిస్తున్నాం. ఈ ఏడాది నుంచి 'రాష్ట్ర కథానిలయం' తరఫున ఒక కథల సంపుటిని ప్రచురించాలని నిర్ణయించుకున్నాం.

ఈ ప్రణాళికలో భాగంగా వర్ధమాన రచయిత్రి అరుణ పప్పు రాసిన పది కథల సంపుటి 'చందనపుబొమ్మ'ను మీ చేతుల్లో ఉంచుతున్నాం. పైన చెప్పినట్టుగా సమాజాన్ని ఉత్తమ అభిరుచివైపు నడిపించే కథలు ఆమెవి అని మా అభిప్రాయం. చంద్రుడికో నూలుపోగులా తెలుగు కథా సాహిత్యానికి మరో మంచి కథల సంపుటిని జతపరుస్తున్నామన్న తృప్తి మాది. ఈ కథలను చదివి పాఠకులు చక్కటి అనుభూతికి లోనవుతారని భావిస్తున్నాం.

**– అబ్బిగారి రాజేంద్ర ప్రసాద్**

*వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కథానిలయం,*

*నందలూరు, కడప జిల్లా*

## ఇదీ వరుస


| | | |
|---|---|---|
| 1. | ఎవరికి తెలియని కథలివిలే | 7 |
| 2. | ఏకాంతంతో చివరిదాకా | 15 |
| 3. | వర్డ్ క్యాన్సర్ | 25 |
| 4. | ఈ కానుకనివ్వలేను | 35 |
| 5. | 24/7 క్రైం ఇప్పుడిదే సుప్రీం | 45 |
| 6. | చందనపు బొమ్మ | 55 |
| 7. | కరిగిపోయిన సైకత శిల్పం | 67 |
| 8. | భ్రమణకాంక్ష | 75 |
| 9. | ఒక బంధం కావాలి | 83 |
| 10. | లోపలి ఖాళీలు | 95 |

ఎవరికి తెలియని కథలివిలే !



# ఎవరికి తెలియని కథలివిలే!

'శ్రీకారం చుట్టలేదా ఇంకా..? ఎడిషన్ టైమవుతోంది... కమాన్... స్పీడప్' మోహన్ వచ్చి అడిగి వెళ్ళడం అదే పదోసారో!

చిన్న నవ్వు... 'ఇదిగో అయిపోయింది.... ఇప్పుడే ఇచ్చేస్తున్నా సర్...'

అన్నానే కానీ, నా తెల్ల మొహాన్ని కొంచెం అనుమానంగానే చూశాడాయన. పూర్తి చేసి ఇప్పుడే ఇవ్వడం మాట దేవుడెరుగు... అసలు నేను స్టోరీ మొదలే పెట్టలేదన్న నిజాన్ని మళ్లీ ఒకసారి నిర్ధారించుకుని, తన సీటుకు వెళ్ళిపోయాడు... ఏమీ చెయ్యలేక!

నేను కంప్యూటర్ ముందు కూర్చుని, రాయడానికి సిద్ధపడి అప్పుడే గంటన్నర అవుతోంది మరి.

తల తిప్పి చూశాను. పచ్చందనమే పచ్చదనము అన్నట్టు బైటి దృశ్యమేదీ కనిపించకుండా కర్టెన్‌లాగా కప్పేసిన చెట్ల కొమ్మలు కనిపించాయి. వాటిని చూడగానే ఆలోచన మళ్లీ ఎటో వెళ్ళిపోయింది.

అవును... కర్టెన్... లోపలున్న భావాలన్నీ బైటికి తెలియకూడదని మనం మాత్రం బుర్రలో కర్టెన్లు వేసుకోవట్లేదూ! అందరూ అంతే. ఎందుకో మనుషులందరి ఆలోచనలూ ఒకటే అని నా నమ్మకం. మరెందుకు దాచుకోవడం? అవతలి వాళ్ళకి తెలిస్తే 'మనిషివా... పశువ్వా' అంటారని భయం. తిండి, నిద్ర, భయం, శృంగారం... ఆలోచనలన్నీ వీటి చుట్టేగా? మగవాడు నిమిషానికి ఆరుసార్లు ఆడవాళ్ల గురించి ఆలోచిస్తే... మహిళామణులు అంతకన్నా ఎక్కువగా షాపింగ్ గురించి ఆలోచిస్తారట. పైగా ఎప్పుడెప్పుడు ఏమేం కొంటారో, ఎలా కొంటారో ఊహించుకుంటుంటూనే వాళ్ళకి గొప్ప ఆనందం అనిపిస్తుందట. దాని అర్థం మగాళ్ళకు 'అది' ఇచ్చే ఆనందం అతివలకు షాపింగ్ ఇస్తుందా? అంటే ఆర్గాజమ్‌లన్నీ దుకాణాలపాలేనా? ఇంతకీ మహిళలు ఎప్పుడు శృంగారం గురించి ఆలోచిస్తారు? నిమిషానికి రెండు సార్లు 'దాని' గురించి ఆలోచిస్తారట... ఇక దాచుకోవాల్సింది ఏముంది?

ఛా... ఏమైంది నాకు...? రాయవల్సిన స్టోరీ గుర్తొచ్చింది.

ఎప్పుడూ లేదు. ఎందుకింత టైం పడుతోందో... ఏమీ తోచట్లేదు. ఇప్పుడే కాదు... వారం రోజుల్నించి!

'పెళ్లై రెండుమూడు నెల్లైనా గడవక ముందే విడాకులంటూ జంటలు పరుగులు పెడుతున్నారు. మూడు నాలుగేళ్లు దాటిన వాళ్ళూ చిన్న కారణాలతో విడిపోతామంటున్నారు. అసలు దీనంతటికీ కారణం ఎక్కడుందో తెలుసా? వాళ్ళ మధ్య శృంగారం సరిగా ఉండట్లేదు కనుక!'

ఎక్కడో ఎవరో లాయర్ స్నేహితుడు ఈ బ్రహ్మాండమైన సత్యాన్ని అతనొక్కడే కనిపెట్టినట్టు మోహన్‌కు చెప్పాడట. ఆ రోజు నుంచి మోహన్ పట్టుకున్నాడు. 'మన పత్రికలో ఆ స్టోరీ అదిరిపోతుంది... ఆ రోజు మరో పదివేల కాపీలు ఎక్కువెయ్యాలి తెలుసా.. మొదటి పేజీలో బాక్స్ వేసేద్దాం. ఎంతోమంది చదివి ఆలోచిస్తారు...' అని నన్ను ఊదరగొట్టేశాడు.

అసలు సూత్రం అది కాదని నాకూ తెలుసు.

పిచ్చిగానీ, పత్రికలు చదివి ప్రజలు ఆలోచిస్తారా? అసలంత టైము ఎవరికుంది? అన్ని రంగాల్లోలాగే పత్రికా పరిశ్రమలో కూడా ఈ మధ్య పోటీ ఎక్కువైంది. రెండు మూడు కొత్త పత్రికలొచ్చాయి. అవతలివాడి కన్నా మనం ఏదో బాగా చింపెయ్యాలన్న తహతహ ప్రతివాళ్ళకీ.

ఏం చింపుతారు ? 'తనకు లేనిదాని మీదే మనిషికి ఆసక్తి...' అన్న సూత్రాన్ని అందరూ ఒంటబట్టించుకున్నారు. ఒక పత్రిక రాజకీయాల్ని కడిగేస్తోంది... ఒక పత్రిక సినిమా తారల అందాల్ని ఆరబోస్తోంది. ఒకడు ఉన్నవీ లేనివీ సృష్టించి మరీ సొమ్ము చేసుకుంటున్నాడు. పరుగు పందెంలో మనం వెనకబడిపోకూడదుగా. అందులో భాగంగానే నా స్టోరీ ప్రహసనం. మానవ సంబంధాల గురించి, అందునా మరీ ముఖ్యంగా ఆడ, మగ సంబంధాల గురించి ఎన్నిసార్లు చెప్పినా, ఎలా చెప్పినా – చదివే వాళ్ళకి బోరు కొట్టదు. పైగా మరింత ఎక్కువ తెలుసుకోవాలనుంటుంది. అందుకే నెలకోసారైనా 'ఆ తరహా' ఫీచర్ ఒకటి పడాలని మా వాళ్ళ ఆరాటం.

పైగా ప్రతిదానికీ రిపోర్టింగ్ తప్పనిసరి అంటారు. నేనే ఏదో 'రమేష్ ఫ్రం వైజాగ్' అనో, 'కరీంనగర్ నుంచి కుమారి' అనో రాసేద్దామంటే కుదరదు. అభిప్రాయం చెప్పినవాళ్ళ ఫొటో కూడా కావాలంటున్నారు. సెల్‌ఫోన్లు వాడతారా అన్నంత సులువుగా కొత్త జంటల్ని వెతికి పట్టుకుని సెక్స్ చేస్తారా... చేస్తే వారానికెన్నిసార్లు.. తృప్తిగా ఉంటుందా... ఇవన్నీ ఎలా అడగ్గలను? ఎంత తెలిసిన వాళ్ళని అడిగినా, చెప్పేవాళ్ళు ఫొటో ఇస్తారా?... ఇలా ఈ స్టోరీతో నాకు చచ్చే చావొచ్చింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1381**

* * *